

జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు..

2లో

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

APTEL 2009/31957
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త



నేడు మహారాష్ట్ర ఎన్నికల

నోటిఫికేషన్ విడుదల

2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 22-10-2024 | సంపుటి : 15 | సంచిక : 112 | పేజీలు : 12 | వెల : 5/-



# శాంతిభద్రతల్లో పోలీసులే కీలకం



- పోలీసు అమరుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం
- అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం
- పోలీస్ అమరుల సంస్మరణోత్సవాల్లో సీఎం రేవంత్ వెల్లడి

**నీలగిరివార్త - హైదరాబాద్ :**

శాంతి భద్రతలు, నిఘా విషయంలో పోలీసుల పాత్ర కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో సీఎం పాల్గొని పోలీసుల అమరులకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అమరులైన ఎస్సై, సీఐ కుటుంబాలకు రూ.కోటి 25 లక్షలు.. డీఎస్పీ, ఏఎస్పీ కుటుంబాలకు రూ.కోటి 50 లక్షలు.. ఎస్పీ, ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం ఇస్తామన్నారు. శాశ్వత అంగవైకల్యం పొందిన పోలీసులకు పరిహారం ఇస్తామని ప్రకటించారు. "పోలీసు సిబ్బంది పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది. పోలీసులు, వారి కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలి. ఎవరి ముందో చేయి చాచే పరిస్థితి తెచ్చుకోవద్దని కోరుతున్నా. విమర్శలకు అవకాశం ఇవ్వొద్దని కోరుతున్నా. విధి నిర్వహణలో పోలీసులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటాం. వారి ఖర్చులు,

మిగతా 2వ పేజీలో...



# రాస్కోండి! కేసీఆర్ సీఎం పక్కా!!

- జాతకం చెప్పిన ప్రముఖ జ్యోతిష్యుడు ప్రశాంత్ కిని
- ప్రజాభిప్రాయాన్నే చెప్పారని గులాబీల విశ్వాసం
- అధినేత పునరాగమనంపై సర్వత్రా ఉత్కంఠ
- కార్యకర్తల నుంచి నేతల వరకు ఎదురుచూపులు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

రెండు దశాబ్దాలు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం దశాబ్దం పాటు ప్రగతి పాలన అందించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు శుభ ఘడియలు రానున్నాయని మళ్లీ ముఖ్యమంత్రి కావడం పక్కా అని ఓ ప్రముఖ జ్యోతిష్యుడు జాతకం చెప్పారు. ప్రస్తుతం రాహుకాలం కొనసాగు తోందని త్వరలోనే ఆయనకు కాలం కలిసి వస్తుందని జోష్యం చెప్పారు. పరిస్థితులు కలిసి వచ్చి కేసీఆర్‌కు రాజయోగం రానుందని విశ్లేషించారు. ఈ సందర్భంగా ఆయన చెప్పిన ట్వీట్ వైరల్‌గా మారింది. సామాజిక మాధ్యమాలతోపాటు వ్యక్తిగతంగా

మిగతా 2వ పేజీలో...



# త్వరలో మండలి పోరు!




- తెలంగాణలో మోగనున్న మరో ఎన్నికల నగారా
- పక్కా ప్లానింగ్‌తో ప్రధాన పార్టీలు సంసిద్ధం
- కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పోటీ
- ప్రతిష్టాత్మకంగా మారనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు
- పార్టీలతోపాటు నలుగురు నేతలకు ఈ ఎన్నికలు సవాలే

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే విషయం లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయి. దీంతో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు సాగుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల తరువాత.. తెలంగాణలో మరో ఎన్నిక రానుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వేడి మొదలైంది. ఇప్పటికే ముఖ్య నేతలు రంగంలోకి దిగారు. గెలిచే అభ్యర్థులపై దృష్టి పెట్టారు. ఈ ఎన్నికలను మూడు ప్రధాన పార్టీలకు అత్యంత కీలకంగా మారనున్నాయి. పార్టీలతో పాటు

మిగతా 2వ పేజీలో...



# ఎస్టేట్ కుప్ప!



- తెలంగాణలో పలుచబడ్డ ప్లాట్ల బేరం
- హైదరాబాదులో డిమాండ్ కొదువ
- ఎప్పుడూ లేనిది ఇప్పుడెందుకు ఇలా?
- హైడ్రాతో ప్రజల్లో సన్నగిల్లుతున్న విశ్వాసం
- కొనుగోళ్లకు ముందుకురాని ప్రజలు
- ఎన్ఆర్ఐలు సైతం వెనుకడుగు
- రాష్ట్రంలో ఒక్కసారిగా కుప్పకూలిన రియల్ ఎస్టేట్ రంగం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

హైదరాబాద్‌లో ఖాళీ స్థలాలకు కూడా డిమాండ్ పడిపోయింది. వేటకెంట్ స్థలాల రిజిస్ట్రేషన్లు చాలా తక్కువగా జరుగుతున్నాయని రిజిస్ట్రేషన్ అధికారులు సయితం చెబుతున్నారు. హైదరాబాద్ జంటనగరాల్లో ఒకప్పుడు ఖాళీ స్థలాలకు భారీగా డిమాండ్ ఉండేది. వంద గజాల స్థలం కూడా హాట్ కేకుల్లా అమ్ముడు పోయేది. ఇక రెండు వందల గజాలకు పైగా ఉంటే ఇక ఫోన్ల మీద ఫోన్లు. ఏజెంట్లు కూడా ఖాళీ స్థలాలను విక్రయించడంలో బిజీగా ఉండేవారు. ఇక ఆపైన ఉండే స్థలాల విషయం ఇక చెప్పాల్సిన పనిలేకుండా అమ్ముడు పోయేవి.

**కొనేవాళ్లే కరవు**

ప్రధానంగా ఎన్ఆర్ఐలు ఎక్కువగా ఖాళీస్థలాలను కొనుగోలు చేసేవారు. అమెరికా, ఆస్ట్రేలియా, కెనాడా వంటి దేశాల్లో స్థిరపడిన ప్రవాస భారతీయులు హైదరాబాద్ లో స్థలాల కొనుగోళ్లకు ఎక్కువ ఆసక్తి చూపేవారు. దానిని పెట్టుబడిగానైనా భావించే వారు కొందరైతే. కొంతకాలం తర్వాత హైదరాబాద్ కు వచ్చి స్థిరపడవచ్చన్న భావనతో ఎక్కువ మంది కొనుగోలు చేసేవారు. మరికొందరు తమ వారసుల కోసం, మరికొందరు తమ తల్లిదండ్రులు

- మిగతా 2 లో...

# నేడు మహారాష్ట్ర ఎన్నికల నోటిఫికేషన్




- ఝార్ఖండ్ రాష్ట్ర అసెంబ్లీకి సైతం
- వయనాడ్, నాందేడ్ లోక్‌సభకు ఉప ఎన్నికలు
- వయనాడ్ బరిలో కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ
- సీపీఐ అభ్యర్థిగా సత్యన్ మొకెరి

**నీలగిరివార్త - పొలిటికల్ బ్యూరో :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 22 న విడుదల కానున్నది. నామినేషన్ల తుది గడువు ఈ నెల 29 కాగా పరిశీలన 30న ఉపసంహరణ గడువు నవంబర్ 4 కాగా, 20 తేదిన పోలింగ్, 23న లెక్కింపు, ఫలితాలు వెల్లడి కానున్నాయి. కాగా ఝార?ండ్ రాష్ట్రంలో రెండు విడుతలుగా ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దశలో ఈ నెల 25 నామినేషన్ల తుది గడువు కాగా 28న పరిశీలన 30న ఉపసంహరణ నవంబర్ 13 పోలింగ్, 23న ఫలితాలు (లెక్కింపు) వెల్లడి అవుతాయి. అలాగే రెండవ విడుత ఎన్నికల కోసం ఈ నెల 22న నోటిఫికేషన్ విడుదల 29న నామినేషన్ల తుది గడువు 30న పరిశీలన నవంబర్ 1న ఉపసంహరణ 20న పోలింగ్ 23 ఓట్ల లెక్కింపు జరగనున్నది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ రాజీనామా చేసిన వాయినాడ్ లోక్ సభ స్థానానికి నవంబర్ 13 మహారాష్ట్రలోని నాందేడ్ లోక్ సభకు నవంబర్ 20న ఎన్నికలు జరగనున్నాయి. కాగా వివిధ కారణాలతో 15 రాష్ట్రాలలో ఖాళీ అయిన 48 అసెంబ్లీ స్థానాలకు కూడా నవంబర్ 13న ఉపఎన్నికలు 23న ఓట్ల లెక్కింపు జరగనున్నది. ప్రతిష్ఠాత్మకమైన వయినాడ్ లో కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ పేరును ప్రకటించగా సీపీఐ జాతీయ సమితి సభ్యుడు సత్యాన్ మొకెరి (మాజీ ఎమ్మెల్యే) పేరును వామపక్ష ఎల్డీఎఫ్ ప్రకటించింది.

**ఎన్నికల ఏర్పాట్లు..**

మహారాష్ట్రలో మొత్తం 9.63 కోట్ల మంది ఓటర్ల కోసం 1,00,186 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. దేశ పారిశ్రామిక రాజధానిగా పేరు గాంచిన ముంబై మహారాష్ట్ర రాజధాని. ఝార?ండ్ లో 2.69 మంది ఓటర్ల కోసం 29.562 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ మొత్తం 81 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. బొగ్గు పరిశ్రమ ప్రధాన కార్యాలయం దన్ బాద్ ఈ రాష్ట్రంలోనే వుంది.

## పోలీస్ అమరవీరులకు నివాళులు



**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :** మందమర్రి పోలీసు అమరవీరుల వీరమరణం తీరని లోటు అని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ స్పష్టం చేశారు. మందమర్రి సర్కిల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏసీపీ రవి కుమార్ పోలీస్ గౌరవందనం స్వీకరిస్తూ పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పువ్వుల దండలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎసిపి రవి కుమార్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అంటే ఉపాధి కాదని సమాజ శ్రేయస్సు కోసం ప్రాణ త్యాగానికి సిద్దపేడే సేవ మార్గం అని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కంటిమీద కునుకు లేకుండా నిరంతరం పరివేక్షణలో ప్రాణాలను ఫణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న పోలీసులు దేశ సేవికులు అని స్పష్టం చేశారు. పోలీసు అమరవీరుల వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామనీ, దేశ రక్షణలో కుటుంబం, ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. సంస్మరణ దినోత్సవం రోజున మృతి చెందిన పోలీసు కుటుంబాల సభ్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తీవ్రవాదం ఎక్కువగా ఉన్న సమయంలో అమరులు చేసిన ప్రాణత్యాగం ఫలితంగా ఈ రోజు ప్రజలందరూ స్వేచ్ఛగా ఉన్నారని గుర్తుచేశారు. అనంతరం పోలీస్ క్వార్టర్స్ ఆవరణలో వాలీబాల్ కోర్టు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి బెల్లంపల్లి సబ్ డివిజన్ సిఐలు, ఎస్సైలు రాజశేఖర్, ప్రవీణ్ కుమార్, రాజశేఖర్ ఆంజనేయులు తోపాటుగా మందమర్రి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్టేట్ కుప్ప!

మొదటిపేజీ తరువాయి..

నివాసం ఉండేందుకు ఖాళీ స్థలాలను కొనుగోలు చేసి అందులో భవనాలను నిర్మించుకునే వారు. ఎవరూ లేకుంటే వాటిని కొందరు ఖాళీగా ఉంచడం, తాము ఏడాదికి ఒకసారి వచ్చినప్పుడు నెల రెండు నెలల పాటు అందులో ఉంటూ ఎంజాయ్ చేసేవారు.

**ఎన్ఆర్ఐల డిమాండ్ తగ్గటం**

కానీ గత కొంత కాలంగా ఖాళీ స్థలాలకు గిరాకీ తగ్గింది. ఎన్ఆర్ఐలు కూడా ఖాళీ స్థలాలు కొనుగోలు చేయడానికి ఇష్టపడటం లేదు. హైదరాబాద్ కంటే మిగిలిన ప్రాంతాలైన బెంగళూరు, మైసూరు వంటి నగరాల్లో ఇంటి స్థలాలు కొనుగోలు చేయడం మంచిదని సూచిస్తున్నారు. కర్ణాటకలో కార్పొరేషన్ అధికారులు కానీ, రెవెన్యూ అధికారుల విషయంలోనూ అంత భయం లేదు. కానీ తెలంగాణలో మాత్రం అధికారులపై నమ్మకం పూర్తిగా పోయింది. హైడ్రా వచ్చిన తర్వాత అనేక అక్రమ కట్టడాలను కూల్చివేయడంతో వాటికి పర్మిషన్ ఇవ్వడంలో మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయడం కూడా విశ్వాసం కోల్పోవడానికి కారణమయింది. ఖాళీ భూములపై ఆ ప్రభావం పడింది.

**భూకబ్జాల భయం**

మరోవైపు ఆక్రమణల విషయంలో నూ హైదరాబాద్‌లో భయం పట్టుకుంది. ప్రభుత్వ స్థలాలనే ఆక్రమించే ఘనులున్నారు. ఇక్కడ నివాసం ఏర్పరచుకుని ఉంటే పరవాలేదు కానీ, వేరే దేశంలో ఉండి ఖాళీ స్థలం ఉంటే అది తమకు దక్కేది కష్టమేనని, చివరకు న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి వస్తుందన్న భయం కూడా ఎన్ఆర్ఐలలో నెలకొంది. ఇప్పటికే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి ప్రాంతాల్లో అనేక మంది భూములు ఆక్రమణలకు గురయ్యాయి. అనేక భూ వివాదాలు న్యాయస్థానాల్లో నడుస్తున్నాయి. దీంతో ఇతర దేశాలు, ప్రాంతాల్లో ఉండేవారు ఇక్కడ భూములపై అంత డబ్బు పెట్టేందుకు భయపడిపోతున్నారు. స్థానికులే కొద్దోగొప్పో కొనుగోలు చేయాల్సి వస్తుంది. అందుకే భూముల రిజిస్ట్రేషన్లు కూడా తెలంగాణలో తగ్గాయన్నది రియల్ ఎస్టేట్ వ్యాపారస్థులు అభిప్రాయపడుతున్నారు.

## త్వరలో మండలి పోరు!

మొదటిపేజీ తరువాయి..

నలుగురు నేతలకు మాత్రం ఈ ఎన్నికలు సవాలుగా మారనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే ఈ నలుగురు నేతలు తమ పార్టీ నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎవరా నలుగురు నేతలు. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు.. ఫిబ్రవరి చివరి వారంలో జరగనున్నాయి. వచ్చే ఏడాది జనవరి మొదటి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. పార్లమెంట్ ఎన్నికల తరువాత ఎన్నిక జరుగుతుండ టంతో అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈ ఎన్నిక అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీకి అత్యంత కీలకంగా మారాయి. ఈ నేపథ్యంలోనే నలుగురు కీలక నేతలకు ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి.. ప్రభుత్వంలో నెంబర్ 2 గా ఉండే మంత్రి శ్రీధర్ బాబు, ఎప్పుడూ దూకుడుగా ఉండి ప్రతిపక్షాలపై ఫైర్ అయ్యే మరో మంత్రి పొన్నం ప్రభాకర్ తోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు ఈ ఎన్నికలు చాలా కీలకం. ఈ నలుగురు కూడా రాష్ట్రంలో కీలక నేతలుగా ఉన్నారు. దీంతో ఈ ఎన్నికపై ఇప్పటి నుంచే ఫోకస్ పెట్టారు. ఉత్తర తెలంగాణ జిల్లాలో ఎన్ని కలు జరుగుతుండటంతో ఇక్కడ మూడు పార్టీలు బలంగా ఉన్నాయి. అధికార పార్టీ ఇక్కడ మెజారిటీ సీట్లు సాధించింది. అదే విధంగా బీఆర్ఎస్ బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చింది. బీజేపీ రాష్ట్రంలో 8 సీట్లు గెలిస్తే ఈ జిల్లాల నుంచే 7 చోట్ల విజయం సాధించింది. పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం.. బీజేపీదే పైచేయి సాధించింది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఎంపీ స్థానాలను కమలం పార్టీ గెల్చుకోగా, పెద్దపల్లి స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది. బీఆర్ఎస్ గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. ఇప్పుడు మారిన పరిస్థితిల్లో మరోసారి త్రిముఖ పోటీ ఏర్పడింది. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఈ ఎన్నికలపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. పట్టభద్రుల ఓటర్ల నమోదు చేయించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నారు. కాంగ్రెస్ సానుభూతి పరులను ఓటరుగా నమోదు చేయాలని కోరుతున్నారు. ఈ నాలుగు జిల్లాలో ఇప్పటి నుంచే బలమైన నేత కోసం అన్వేషణ మొదలు పెట్టారు. ఈ నియోజకవర్గం లో ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ బలంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీలను ఎలా ఎదుర్కోవాలనే దానిపై చర్చిస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే వాటిని బయటకు లీక్ చేయడం లేదు అధికారపార్టీ. ఇదిలావుంటే, బీఆర్ఎస్. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటును సాధించలేక పోయిన నేపథ్యం. గతంలో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గట్టి పట్టు ఉండేది. తాజాగా మరోసారి సత్తా చాటేందుకు ఎమ్మెల్సీ ఎన్నికలను కేటీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇప్పటికే నిరుద్యోగ సమస్యపై ఫోకస్ చేశారు. వివిధ ఉద్యోగాల భర్తీలపై ఆందోళన నిర్వహిస్తున్నారు. కేటిఆర్ ప్రస్తుతం సిరిసిల్ల నియోజకవర్గం నుంచీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఈ ఎన్నికల్లో గెలిచేందుకు ప్లాన్ చేసున్నారు. ఈ నాలుగు జిల్లాల పై పట్టు ఉన్న నేత కోసం అన్వేషణ మొదలు పెట్టారు. అంతే కాకుండా సర్వే టీమ్ ను కూడా రంగంలోకి దింపారు అధికార పార్టీ కాంగ్రెస్, బీజేపీలను గట్టిగా ఎదుర్కోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నారు. ఈ ఎన్నికల ఆధారంగా పార్టీ భవిష్యత్ ఆధారపడి ఉంటుందని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి. దీంతో కేటిఆర్ ప్రతి అంశాన్ని లోతు గా చర్చిస్తున్నారు. అంతే కాకుండా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల ను అప్రమత్తం చేస్తున్నారు. మరింత దూకుడు పెంచాలని కోరుతున్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలవారీగా సమావేశాలు నిర్వహించనున్నారు కేటీఆర్. ఇక, భారతీయ జనతా పార్టీకి ఇక్కడ గట్టి పట్టుంది. అసెంబ్లీతోపాటు, పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటింది. బీజేపీలో కీలక నేత, కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్‌కి సైతం ఈ ఎన్నికలు సవాలుగా మారిపోయాయి. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి మంచి ఫలితాలు వచ్చినా ఇప్పుడు పార్టీ ముందుకు వెళ్లాలంటే ఎమ్మెల్సీ ఎన్నికలు చాలా కీలకం. ఇప్పటికే ఓటరు నమోదుపై దృష్టి పెట్టారు. జిల్లాలా వారిగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఆర్ఎస్ఎస్, ఎబీవీపీ నేతలతో కూడా సమావేశం అవుతున్నారు. వారిఆలోచల్ని కూడా పరిగణలోకి సుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ సరైన ఫలితం రాకపోతే రాబోవు ఎన్నికలపై ప్రభావం చూపుతుందని భావిస్తున్న పరిస్థితి పై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ పోటీ పడుతున్నాయి. దీంతో ఈ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు సాగుతున్నాయి. పార్టీ శ్రేణులను అప్రమత్తం చేస్తున్న పరిస్థితి కొనసాగుతోంది. మరింత దూకుడుగావెళ్లాలని సూచిస్తున్నారు.

## రాస్కోండి! కేసీఆర్ సీఎం పక్కా!!

మొదటిపేజీ తరువాయి..

జ్యోతిష్యం చెబుతూ ప్రశాంత్ కిని నెట్టింట్లో హల్‌చల్ చేస్తుంటారు. ఆయన చెప్పే జ్యోతిష్యంపై ప్రజల్లో బాగా నమ్మకం ఉండడంతో ఆయనను ఫాలో అవుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జాతకం చెప్పారు. కేసీఆర్‌కు ప్రస్తుతం పరిస్థితి ఎలా ఉంది? భవిష్యత్‌లో ఎలా ఉండబోతున్నదనేది తన ఎక్స్ లో పోస్టు చేశారు. ఆ పోస్ట్ కాస్త నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది.

**ప్రశాంత్ కిని జాతకం ప్రకారం సీఎం కావటం ఖాయం.**

రాహు అంతరదశ ప్రారంభమైన సమయంలో కేసీఆర్ ముఖమంత్రి పదవిని కోల్పోయారు. కేసీఆర్ జాతకం ప్రకారం రాహు నుంచి కుజుడు 12వ స్థానంలో కూర్చున్నాడు. 2024 సెప్టెంబర్ నుంచి గురుడు దశ ప్రారంభమైంది. అక్టోబర్ 2026లో రాజకీయంగా విఫలమవుతారు. కానీ 2027 జనవరిలో అతడి భవిష్యత్ అనేది అనూహ్యంగా మారుతుంది ప్రశాంత్ కిని పోస్టు చేశారు.

**ప్రజల్లో మారుతున్న అభిప్రాయమే!**

తెలంగాణలో రాజకీయ పరిస్థితులు మారుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ఘోరంగా వైఫల్యం చెందుతున్న నేపథ్యంలో మరోసారి కేసీఆర్ అవసరం తెలంగాణలో ఉన్నట్టు కనిపిస్తోంది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్నే జ్యోతిష్యుడు ప్రశాంత్ కిని చెప్పాడని బీఆర్ఎస్ పార్గీ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్ ముఖ్యమంత్రి అవడం పక్కా అని గులాబీ వర్గాల్లో పూర్తి విశ్వాసం ఏర్పడింది.

## జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు..

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :** 2349 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణ చేస్తూ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ అయినట్లు ప్రకటన విడుదల చేశారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు అన్ని ఏరియాలకు ఉత్తర్వుల పత్రాలను విడుదల చేశారు. సంస్థలో చేరిననాటి నుంచి ఏడాదిలో భూ గర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేశారు. సెప్టెంబరు 1, 2024 తేదీ నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పించడంపై కోల్ బెల్ట్ వ్యాప్తంగా కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. కారుణ్య నియామక ప్రక్రియ కింద సింగరేణిలో ఉద్యోగాలు పొందిన వారసులను ముందుగా బదిలీ వర్కర్లుగా గుర్తిస్తూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న భూగర్భంలో పనిచేయడానికి యాజమాన్యం పోస్టింగులు ఇస్తుంటుంది. ఈ విధంగా గనులకు కేటాయించబడిన బదిలీ వర్కర్లు ఏడాదిలో కనీసం 190 మస్టర్లు (పని దినాలు) పనిచేసి నట్లయితే వారిని జనరల్ మజ్దూర్లుగా



యాజమాన్యం గుర్తిస్తుంది. ఉపరితల గనులు, విభాగాల్లో అయితే 240 మస్టర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. గతంలో ఈ ప్రక్రియకు ఏళ్ల తరబడి కాల దోషం పట్టిన సందర్భాలు లేకపోలేదు. కాగా సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవ తీసుకొని ఉద్యోగంలో చేరిన ఏడాదిలో 190 మస్టర్లు పూర్తి చేయగానే ప్రమోషన్ ఇవ్వాలని పర్సనల్ విభాగం అధికారులను ఆదేశించారు. సింగరేణిలో ఒకేసారి 2349 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పించిన నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ ఎన్.బలరామ్ సూచించారు. గైర్హాజరీలు చేస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడిన తర్వాత కంపెనీ కల్పించే అనేక అదనపు అవకాశాలను, సౌకర్యాలను పొందే వీలుంటుంది పేర్కొన్నారు. ముఖ్యంగా అంతర్గత ఖాళీలను భర్తీ చేసే సమయంలో వీరికి అవకాశం లభిస్తుందని. సింగరేణిలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇదొక తొలిమెట్టుగా భావించాలని. జనరల్ మజ్దూర్లుగా ఉత్తర్వులు పొందిన ఏరియాల వారిగా వివరాలు. శ్రీరాంపూర్ నుంచి 662 మంది, రామగుండం-1 ఏరియాలో 552 మంది, భూపాలపల్లిలో 467 మంది, మందమర్రిలో 310 మంది, అడ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్టు ఏరియాలో 218 మంది, ఆర్జీ-3 ఏరియాలో 50 మంది, కార్పోరేట్ విభాగంలో 25 మంది, మణుగూరులో 19 మంది, ఆర్జీ-3 లో 12 మంది, కొత్తగూడెంలో 16 మంది, ఇల్లందు, బెల్లంపల్లిలో 9 మంది చొప్పున జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజ్ అయ్యారని ప్రకటన ద్వారా తెలిపారు.

## శాంతిభద్రతల్లో పోలీసులే కీలకం

మొదటిపేజీ తరువాయి..

ఇతర ఏర్పాట్లకు నిధులు కేటాయిస్తాం. నేరగాళ్లు సరికొత్త విధానాలతో ముందుకొస్తున్నారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతికత ద్వారా నేరాలు చేస్తున్నారు. తెలంగాణ పోలీసుల విధానాలను ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయి. మన ఫోరెన్సిక్ ల్యాబ్ అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. మన సైబర్ క్రైమ్ విభాగం దేశంలోనే గొప్పదని కేంద్ర హెూంశాఖ అభినందించింది. ఇవాళ డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. డ్రగ్స్ వల్ల పంజాబ్ అనేక కష్టాలు ఎదుర్కొంటోంది. మాదకద్రవ్యాల వినియోగం రాష్ట్రంలో క్రమంగా పెరుగుతోంది. వీటి నివారణకు రాష్ట్రంలో టీజీన్యాబ్‌ను ఏర్పాటు చేశాం. ఏఐ పరిజ్ఞానంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించేవారిని గుర్తిస్తున్నాం. నేరస్థులను కఠినంగా శిక్షించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతిభద్రతలను చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజలను కోరుతున్నాం. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సేవలు మరచిపోలేము. జీతం కోసం వారు పనిచేయడం లేదు. బాధ్యతాయుతంగా భావించి సేవలు అందిస్తున్నారు” అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

**అమరవీరులను స్మరించుకోవడం మన బాధ్యత: డీజీపీ జితేందర్**

దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు అమరులయ్యారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీసు శాఖ ముందు వరుసలో ఉందని వివరించారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
# నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
మంగళవారం
22-10-2024
05



## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతినిది :
జంగారెడ్డిగూడెం మండలం గురువాయిగూడెంలో కర్రకోత మిషన్‌లో పనిచేస్తున్న పుట్లగట్ల గూడెం గ్రామానికి చెందిన కవులూరి చరణ్.20 విద్యుత్ షాక్ తగిలి మృతి.జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో మృతదేహం కోత మిషన్ యజమాని మేకల గంగాధర్ తిలక్ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ఆస్పత్రి దగ్గర గ్రామస్తులు గొడవ చేశారు.

## మాదిగ శర్మ డప్పు కళాకారుల పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా పందిటి కిషోర్ బాబు




పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 21.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మాదిగ శర్మ డప్పు కళాకారుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో దోర్నాల్లోని శివసదనంలో సోమవారం నూతన కమిటీ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఇండియా వైస్ ప్రెసిడెంట్, మరియు ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు నల్లూరి. నాగయ్య పాల్గొని నూతన కమిటీని నియమించారు. దోర్నాల మండల అధ్యక్షుడుగా పందిటి. కిషోర్ బాబు, వర్కింగ్ టీం అధ్యక్షులుగా, ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా బండూరి. శ్యామ్ మాదిగను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నల్లూరి. నాగయ్య మాట్లాడుతూ మాదిగ శర్మ కారులకు, డప్పు కళాకారులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు పింఛన్లు విడుదల చేసి బలోపేతం చేశారన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి. ఎరిక్షన్ బాబు 2026, 17 మధ్యలో లీడ్ క్యాప్ చైర్మన్ గా ఉంది ముఖ్యమంత్రి కి చెప్పి ఎన్నో పింఛన్లు ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పందిటి కిషోర్ బాబు, బరిగెల. ప్రసాదరావు, కటికల రాజారత్నం, ఎలకపాటి ఆశీర్వాదం, వంగెపూరపు. వెంగళరావు, కటికల శీను, పందిటి అశోక్ కుమార్, కొండెపు.జిను, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో రోడ్డు పనులు ప్రారంభించిన మున్సిపల్ అధికారులు





ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (21 అక్టోబర్)

ఎమ్మిగనూరు పట్టణంలో కలుగొట్ల రోడ్డు నందు గల ఎంబీ యెరూషలేము చర్చి నుండి ఖబర స్థాన్ వరకు గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న మెయిన్ రోడ్డు ను ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మునిసిపల్ అధికారులు పనులు ప్రారంభించారు దీంతో గత కొన్నేళ్లుగా దళితులు ఎదురుచూస్తున్న కల లిఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కృషి ఫలితంగా నెరవేరడంతో దళితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి స్థానిక ఎస్సీ కాలనీ టిడిపి నాయకులు,7 వ వార్డ్ ఇంఛార్జి నాయకంటి అంబేద్కర్ పనులను ప్రారంభించి, పరిశీలించారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు అంబేద్కర్ మాట్లాడుతూ... గత ఐదేళ్లు పాలించిన పాలకులు ఎస్సీ కాలనీ అభివృద్ధిని విస్మరించారని తెలిపారు. వైసీపీ నేతలు దళితులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఇచ్చిన హామీని నేడు నెరవేర్చడంతో ఎమ్మిగనూరు పట్టణ దళితులు రుణపడి ఉంటారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.శాలేం, 7వ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి ఎరుకుల సుంకమ్మ కుమారుడు ఎరుకుల సూర్యనారాయణ,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ బేస్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి



ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (21 అక్టోబర్)
ఒక మహిళ విద్యార్థిని అని చూడకుండా ఒంటరిగా నడిరోడ్డు మీద గెంటేసి వెళ్ళిన గుడ్ బేస్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి. అనంతరం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్వీఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్ అలాగే కర్నూలు జిల్లా అధ్యక్షుడు నాగరాజు లు మాట్లాడుతూ ఎమ్మింగనూరు పట్టణంలో ఉన్న గూడ్ బేస్ ప్రైవేట్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని అలాగే గుడ్ బేస్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా గుడ్ బేస్ ప్రైవేట్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న మహిళా విద్యార్థి నీ ఫీజు కట్టలేదని ఆ అమ్మాయిని నిర్ధాక్షణంగా దయ దక్షిణలు లేకుండా ఒక మహిళ విద్యార్థిని అని చూడకుండా కేవలం డబ్బే ధనార్జన ద్యేయంగా విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని పిండి పిప్పి చేస్తూ ఫీజులు వసూలు చేస్తున్నారు అని అన్నారు. అంతేకాకుండా ఆ అమ్మాయి తండ్రి సోమవారం రోజున ఫీజు కడతాను అని చెప్పిన ఆ అమ్మాయిని నడిరోడ్డు మీద వదిలేయటం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. అదేవిధంగా గుడ్ బేస్ స్కూల్ కి ఎలాంటి అనుమతులు లేకున్నా సీబీఎస్ సిలబస్ అంటూ విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు.అలాగే ఫీజు స్ట్రక్చర్స్ ఎర్పాటు చేయకుండా విచ్చలవిడిగా ఫీజు వసూలు చేస్తున్నారని ఈరోజు కర్నూలు కలెక్టరేట్లో ప్రజాదర్బార్లో జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి శాముల్ పాల్ వినతిపత్రం ఇచ్చి ఒక నివేదిక కమిటీ వేసి తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్. రామ్. వెంకటేష్.తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయండి

### మంత్రి దామోదర రాజనరసింహాతో టీయూడబ్ల్యూజే భేటీ







నీలగిరి వార్త హైదరాబాద్
గత ఐదేళ్ల నుండి రాష్ట్రంలో జర్నలిస్ట్స్ హెల్త్ స్కీం (జె హెచ్ ఎస్ ) సక్రమంగా అమలుకాక పోవడంతో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అది అమలయ్యేలా పగడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహాను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. సోమవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం బంజారా హిల్స్ లోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో, మంత్రి దామోదర రాజనర్సింహాను, రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్.వి.కర్ణన్ ను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు (జె ఎచ్ ఎస్ ) పథకాన్ని ప్రవేశపెట్టి, హెల్త్ కార్డులు జారీ చేయగా, ఆ పథకం 2019వరకు సక్రమంగా పనిచేసిందని విరాహత్ అలీ తెలిపారు. కారణాలు ఏమిటో తెలియదు కానీ గత ఐదేళ్లుగా వైద్యం కోసం జర్నలిస్టులు కార్పొరేట్ ఆసుపత్రులకెళ్తే హెల్త్ కార్డులను తిరస్కరిస్తున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఐదేళ్ల కాలంలో వివిధ ప్రమాదాలు, కరోనా కాటు, ఆయా వ్యాధులకు గురై రాష్ట్రంలో దాదాపు 300మంది జర్నలిస్టులు అకాలమరణానికి గురైనట్లు ఆయన తెలిపారు. పథకం అమలుకాక పోవడంతో పలువురు జర్నలిస్టులు అప్పులు చేసి చికిత్స పొందుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించి జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతా కల్పించాలని మంత్రి దామోదర రాజా నరసింహాను కోరారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, ( ఎచ్ యు జె ) అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్‌లు ఉన్నారు.

**త్వరలో ఉన్నత స్థాయి సమావేశం**
**-మంత్రి దామోదర రాజనరసింహా**

ఆరోగ్య పథకం విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలుచేసే విషయంలో త్వరలో శాఖా పరంగా ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి చర్చిస్తామని టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర రాజనరసింహా హామీ ఇచ్చారు. ఈ పథకాన్ని ట్రస్ట్ ద్వారనైనా, థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారనైనా నిర్వహించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అధికారులతో సమావేశమై, తదుపరి జర్నలిస్టు, ఉద్యోగ సంఘాల బాధ్యులతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

### పంట ఆర బెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకుని రావాలి
### పత్తి రైతుకు మద్దతు ధర లభించేలా పటిష్ట చర్యలు
### గుర్రాలపాడులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 21:
రైతులు సాంప్రదాయక పంటల పైనే కాకుండా లాభసాటి పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడులో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వాతావరణ సమస్యల కారణంగా పంటలలో తేమ ఉంటుందని, రైతులు ఓపికగా పంట ఆర బెట్టుకొని, తేమ శాతం 8 నుంచి 12 మధ్యలో ఉండేలా చూసుకోవాలని, అప్పుడే మనకు మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ప్రైవేటు వ్యాపారుల దగ్గర ఉన్న తూకం నాణ్యతను తూనికలు, కొలతల అధికారులు ఎప్పటి కప్పుడు పరిశీలించాలని అన్నారు. అధిక వర్షాలు పడటంతో దిగుబడి తగ్గిపోవడం వంటి కారణాల వల్ల రైతులు కష్టాలలో ఉన్నారని, ప్రభుత్వం సిసిఐ ను అప్రమత్తం చేస్తూ రాష్ట్రంలో 44 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పండిన పత్తి పంటను పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. సీసీఐ అధికారులు, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులను సమన్వయం చేస్తూ రైతులకు పత్తి పంటకు మద్దతు ధర లభించేలా చర్యలు చేపట్టాలని, ప్రైవేట్ వ్యాపారులు మద్దతు ధర కంటే అధికంగా చెల్లిస్తేనే రైతులు పంట అమ్మాలని, ఇంటి దగ్గరే రైతులు పత్తి పంట ఆర బెట్టుకొని తీసుకుని రావాలని అన్నారు. పత్తి , మిర్చి పంటలు పండించే రైతులు లాభసాటి పంట ఆయిల్ పామ్ సాగు దిశగా దృష్టి సారించాలని అన్నారు. వాతావరణ పరిస్థి తులు, మార్కెటింగ్ సమస్యలు ఆయిల్ పామ్ పంటకు ఉం డవని అన్నారు. సాంప్రదాయ వ్యవసాయం చేసి నష్టపోయే కంటే లాభదాయక పంటలు, ఒకే భూమిలో రెండు, మూడు పంటలు పండించే దిశగా రైతులు ప్రయాణించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినప్పటికీ రైతులు పండించిన అన్ని రకాల పంటలను మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సోయాబీన్, పెసర్లు, కందులు, మొక్క జొన్నలు వంటి పంటలు కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు మద్దతు ధర పొందే అంశంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ వంటి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లాలని మంత్రి అన్నారు.
అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ ఈ సంవత్సరం వరదల కారణంగా పంటలలో తేమ శాతం అధికంగా ఉండటం, రావాల్సిన పంట దిగుబడి తగ్గడం వంటి ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. పత్తి పంట ఆరబెట్టుకొని తీసుకొని వస్తే ఖమ్మం జిల్లాలో ఉన్న 9 జిన్నింగ్ మిల్లుల వద్ద సిసిఐ ద్వారా మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డులలో ప్రైవేట్ వ్యాపారులు సైతం పత్తి కొనుగోలు చేస్తారని, అక్కడ మద్దతు ధర, కటింగ్ వంటి సమస్యలు ఉంటే సమాచారం అందించాలని, రైతులకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. సీసీఐ తేమ శాతం అంశంలో రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు సంబంధిత సేవలను అందించేందుకు 8897281111 నెంబర్ పై వాట్సాప్ బాట్ ప్రారభించడం జరిగిందని, దీని ద్వారా రైతులు పత్తి అమ్మకం, అర్హత, అమ్మకాల వివరాలు, తరుగు స్లిప్, చెల్లింపు స్థితి, సిసిఐ సెంటర్లలో వేచించే సమయం, కొనుగోలు వంటి అంశాలను తెలుసుకోవచ్చున్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పత్తి మద్దతు ధర, రైతులకు సూచనలకు సంబంధించి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రూపొందించిన కరపత్రాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

### యువ పోలీసులు సమాజ సేవలో ముందుండాలి
### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్






ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్21:
పోలీసు అమరవీరుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని యువ పోలీసులు శాంతి సమాజ స్థాపన కోసం, సమాజ సేవలో ముందుండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసినపోలీసులకు జిల్లా పోలీస్ యంత్రాంగం సోమవారం ఘనంగా నివాళులర్పించింది. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సిటీ ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ పెరేడ్ మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబీకులు పూలమాలలు ఉంచి, శ్రద్ధాంజలి ఘటించారు. తొలుత, అమర వీరుల స్మృత్యర్థం సాయుధ బలగాలు పెరేడ్, గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించారు. అనంతరం పోలీసు ఆయుధాలు కిందకు దింపి వందనం చేసి రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. గార్డ్ ఆఫ్ హానర్ పెరేడ్ ఇన్చార్జిగా ఆర్ఐ శ్రీశైలం వ్యవహరించారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది విధినిర్వహణలో అసువులు బాసిన 214 మంది అమర వీరుల పేర్లను అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ చదివి వినిపించారు. పోలీసు అమర వీరులకు నివాళులర్పించేందుకు వచ్చిన వారి కుటుంబీకులు, బంధువులు స్థూపం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించే సమయంలో తమ వారిని స్మరించుకుని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీసు అమరులను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.ప్రస్తుత పరిస్థితులలో జిల్లాలో అధికార యంత్రాంగం ప్రశాంతంగా విధులు నిర్వహిస్తున్నరంటే అనాటి పోలీసు త్యాగాల ఫలితంగానే అన్నారు. ప్రధానంగా ప్రభుత్వాలు తీసుకొచ్చే చట్టాలను నిష్పక్షపతంగా అమలు చేయడంలో పోలీసులు కీలకమైన పాత్ర పోషిస్తారని, ప్రజాస్వామ్య దేశానికి ఇది చాల కీలకమని అన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీసుల జీవితాలను యువ పోలీసులు ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని అన్నారు. అనంతరం పోలీస్ అమరవీరుల కుటుంబీకులతో జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ మాట్లాడారు. ఏదైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా అక్టోబర్ 25 %డ% 27న సైకిల్ ర్యాలీ, 26వ తేదీన రక్తదానం శిభిరం, 27వ తేదీన పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు , 28 వ తేదీన విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీల అవగాహన కార్యక్రమాలు, 29 వ తేదీన ఆన్‌లైన్ ఓపెన్ హౌస్, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఆడ్మిన్) నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ (లా%డ%ఆర్డర్) ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయ్ బాబు, ఏసీపీలు వేంకటేశ్, రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, రఘు, సాంబరాజు,రవి, మల్లయ్య, నర్సయ్య, ఆర్ ఐలు కామరాజు,శ్రీశైలం, సురేష్, అప్పలనాయుడు, సిఐలు ఉదయ్ కుమార్,బాలకృష్ణ, రమేష్, భానుప్రకాశ్, సాగర్, రాజు, తిరుపతి, కిరణ్ కుమార్, రాజిరెడ్డి, రామకృష్ణ, సతీష్, మోహన్ బాబు, హనుక్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ మహమ్మారి పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి



**జహీరాబాద్ నీలగిరి వార్త 21:** ఝరాసంగం మండల కేంద్రములో ఎయిడ్స్‌పై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని స్కోప్ స్వచ్ఛంద సంస్థ డీఆర్పీ రమేష్ అన్నారు. మండల పరిధిలోని ఎల్గోయి, మచ్నూర్ గ్రామాలలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కళాజాత బృందం కళాకారులు ఆటాపాటల ద్వారా హెచ్‌వీఐ, సుఖవ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి గ్రామంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో స్కోప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించి వాటి వివరాలను రహస్యంగా ఉంచుతామని వారు ప్రజలకు వివరించారు.

# దిశ సమావేశానికి అధికారులు నివేదికలతో సిద్ధం కావాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**దిశ కమిటీ సమావేశానికి సన్నద్ధతపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్**



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 21:** కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశానికి అధికారులు ఖచ్చితమైన నివేదికలతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో దిశ కమిటీ సమావేశం సన్నద్ధం పై కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు తమ శాఖ కార్యకలాపాలపై పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. గత 5 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు, ఖర్చు పెట్టిన నిధులు, చెల్లింపులకు సంబంధించి నమోదుచేసిన మొత్తం, మిగులు నిధుల వివరాలు చూపాలన్నారు. సంక్షేమం, మౌళిక సదుపాయాల కల్పన, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు, విద్య, వైద్యం తదితర అంశాల వారిగా, కేంద్ర ప్రభుత్వ పథకాల వారిగా నివేదికలు పొందుపర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై, పథకాల మార్గదర్శకాలపై శాఖాధికారులు పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. శాఖలలో ప్రస్తుతం అమలవుతున్న పథకాలు, లక్ష్యం, సాధించిన ప్రగతి, సమస్యలు ఉంటే వివరాలు సుమర్పించాలన్నారు. కమిటీ అడిగిన ప్రతి ప్రశ్నకు అధికారులు స్పష్టంగా జవాబు ఇవ్వాలన్నారు. తమ తమ శాఖల్లో అమలవుతున్న పథకాలు, రాష్ట్ర పథకాల అమలులో కేంద్ర భాగస్వామ్యం, అమలవుతున్న కార్యక్రమాలను మరింత మెరుగ్గా లబ్దిదారులకు అందజేయడానికి చేపట్టాల్సిన చర్యలు తెలపాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న పథకాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ.టి.సి. కోర్సుల అడ్మిషన్లకు అక్టోబర్ 30 తుది గడువు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ**



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్21:** జిల్లాలోని ఐటిఐ లలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాల కొరకు అక్టోబర్ 30 తుది గడువు అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, మన జిల్లాలో ఉన్న ఐటిఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరై, 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఖచ్చితంగా వుంటాయని అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలోని ఏ.టి.సి. అడ్మిషన్స్ పొందేందుకు అక్టోబర్ 30 చివరి తేదీ అని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ %డ% డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీ షియన్, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ కోర్సులు, రెండు సంవత్సరాల కాలపరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్) ఖమ్మం ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9100852344, 7095739332 లకు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహీంద్రా అండ్ మహీంద్రాలో అత్యధికంగా 1,15,932 బోనస్ సాధించిన సిఐటియు

**యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుకొన్న యూనియన్ నాయకులు, కార్మికులు**





**జహీరాబాద్ నీలగిరి వార్త 21:** జహీరాబాద్ పట్టణము లోగల మహీంద్రా అండ్ మహీంద్రా పరిశ్రమలో ప్రతి సంవత్సరం ఇచ్చే బొనస్ ఈ సంవత్సరం కూడా అత్యధికంగా సాధించడం జరిగిందని యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి తెలిపారు. క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ సోమవారం పరిశ్రమంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో ఈ బోనస్ను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండటంతో ఈ రకంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటియు కృషి చేస్తుందని, సీఐటీయూ తోనే అనేక సౌకర్యాలు సాధ్యమని అన్నారు. నిరంతరం కార్మికులను ఐక్యం చేస్తూ సమస్యలపై సీఐటీయూ పోరాడుతుందని, ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. పరిశ్రమలో పర్మనెంట్ వారికి ఈ సంవత్సరం బోనస్ 78,553 నుండి 1,15,932 రూపాయలు వస్తుందని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బోనస్ను అధికంగా సాధించుకోవడం జరిగిందన్నారు. దీంతో సంబరంగా భావించిన యూనియన్ నాయకులు, కార్మికులు యూనియన్ ఆఫీస్ ముందు సంతోషం వ్యక్తం చేస్తూ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. సమావేశంలో యూనియన్ నాయకులు సూరి, నరేష్, రాజు, మసి, విజయ్, సాజిద్, మహేష్, సతీష్, మసి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# బిలాల్‌పూర్‌లో నేడు పోచమ్మ దేవాలయం ప్రారంభం

**మూడు రోజులపాటు కొనసాగుతున్న ఆలయ ప్రారంభోత్సవం వేడుకలు**





**జహీరాబాద్ నీలగిరి వార్త 21:** కోహీర్ మండలం బిలాల్‌పూర్ గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవత నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బిలాల్‌పూర్ గ్రామ పెద్దలు తెలిపారు. ఈనెల 22వ తేదీన ఉదయం 11 గంటలకు ఆలయ ఆవరణంలో మహా హెూమ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 23వ తేదీ ఉదయం 9 గంటలకు నూతనంగా నిర్మించిన ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 24వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారికి బోనాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. బోనాల కార్యక్రమం అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి గ్రామస్తులతోపాటు అమ్మవారి భక్తులు తదితరులు హాజరై నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని బిలాల్‌పూర్ గ్రామ పెద్దలు కోరారు.

# పి.డి.ఎస్.యుకు 50 వసంతాలు!

**ఖమ్మంలో అర్థ శతాబ్దోత్సవ సభ..!!**

**అమరుల స్థూపం నుండి జడ్పీ సెంటర్ వరకు భారీ ప్రదర్శన**

**అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలలో అగ్రభాగాన నిలవాలి**

**పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ క్రాంతి, మస్తాన్**







**ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 21:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు) ఏర్పడి 50 ఏళ్లు నిండిన సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో పి.డి.ఎస్.యు ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెవిలియన్ గ్రౌండ్ నుండి రికాబ్ బజార్ స్కూల్ వరకు భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ క్రాంతి, మస్తాన్ లు మాట్లాడుతూ దోపిడీ లేని రాజ్యం కోసం, శాస్త్రీయ విద్యా విధానం కోసం విద్యార్థులు అమరవీరుల స్ఫూర్తితో భవిష్యత్తులో నిర్వహించే ఉద్యమాలకు అగ్రభాగాన నిలవాలని పిలుపునిచ్చారు. పి.డి.ఎస్.యు 1972 లో ఉస్మానియా యూనివర్సిటిలో కామ్రేడ్ జార్జి రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ పి.డి.ఎస్.యు 50 ఏళ్ల కాలంలో విద్యారంగ సమస్యలపై అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిందని,అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిందనీ అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఏర్పడి 50 వసంతాలు నిండిన సందర్భంగా అక్టోబర్ 24న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో అర్థ శతాబ్దోత్సవ సభ రెండు తెలుగు రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు ఈ సభకు దేశ నలుమూలల నుండి మేధావులు, విద్యార్థి ప్రతినిధులతో పాటు పి.డి.ఎస్.యు విద్యార్థి ఉద్యమంలో పనిచేసిన పూర్వ విద్యార్థులు హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు . కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేష్ ప్రణయ్ మరియు సిపిఐ (ఎం. ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరు మధు జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, పి.డి.ఎస్.యు పూర్వ విద్యార్థి నాయకులు సారంగపాణి, కోల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమద్భగవద్గీత కంఠస్థ పోటీలు

**డిసెంబర్ 7న కొత్తగూడెంలో 10న ఖమ్మంలో**

**4 విభాగాలలో విద్యార్థులకు పోటీలు**



**ఖమ్మం అక్టోబర్ 21:** శ్రీమద్భగవద్గీతలోని శ్లోకాలపై విద్యార్థులకు కంఠస్థ పోటీలను నిర్వహించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 సంవత్సరం గీతా జయంతి ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 6, 7, 8,9 విద్యార్థులకు రెండు విభాగాలలో భగవద్గీత లోని 6వ అధ్యాయంలోని ఆత్మసంయమయోగః అనే అంశంపై ఈ పోటీలు ఉంటాయని, 18 సంవత్సరాలు లోపు వారికి 18 సంవత్సరాలు పైబడిన విద్యార్థులకు రెండు విభాగాలుగా సంపూర్ణ భగవద్గీతలోని 700 శ్లోకాలపై ఈ పోటీలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో డిసెంబర్ 7వ తేదీన మాస్టర్ ఇకే విద్యాలయంలో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ పోటీలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 10వ తేదీన ఖమ్మంలోని హిందూ ధర్మ ప్రచార పరిషత్ తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాలయంలో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలు నిర్వహించిన అనంతరం ప్రధమ, ద్వితీయ, తృతీయ విజేతలైన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో చదివేటువంటి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనాలని, ఆయా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులను ప్రోత్సహించి ఈ పోటీలలో పాల్గొనే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని రామకృష్ణారెడ్డి కోరారు.

# త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లింగంపేట పోలీస్ స్మారక స్థూపం వద్ద నివాళులర్పించిన కలెక్టర్ సందీప్ కుమార్ జా ఎస్పీ అఖిల్ మహాజన్ దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. విధి నిర్వహణ సందర్భంగా ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారుదేశవ్యాప్తంగా ఈసంవత్సరంలో తీవ్రవాదులు,సంఘ విద్రోహక శక్తుల్లో 214 మంది పోలీసులు అమరులయ్యారనీ వారి త్యాగాలను స్మరించుకుంటూ వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమం వారికి ఆర్థిక పరమైన ప్రయెజనాలను సర్వస్వం లభింపచేయడం అయా కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు మనం అందించే నిజమైన నివాళి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి సిఐలు ఎస్సైలు ట్రాఫిక్ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి వచ్చే అర్జీలను పరిశీలించి చర్యలు చేపట్టాలి



**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:** ప్రజావాణికి వచ్చే దరఖాస్తు దారుల అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు వారి సమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు అర్జీ దారుని సమస్యను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ రోజు (56) పలు సమస్యలపై దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ఈ ప్రజావాణి లో జడ్పీ సి.ఈ.ఒ. చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ అభివృద్ధికి పూర్తి సహకారమందిస్తా

**నూతన నిర్మాణ పనుల పరిశీలన**

**అదనపు పార్కింగ్ స్థలం కోసం కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్తా**

**క్యాంటీన్ ఏర్పాటుకు అభయం**

**ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 21:** జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తానని, కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ రామసహా యం రఘురాం రెడ్డి అన్నారు. సోమ వారం ఆయన రైల్వే స్టేషన్ను సంద ర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణం లో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్క లేటర్, ఎలివేటర్, ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని పరిశీలించారు. రెండు ప్లాట్ ఫాంలపై కలియతిరిగి వసతులు పరిశీలించారు. ప్రయాణికు లతో మాట్లాడి సౌకర్యాలు, లోటుపాట్లపై ఆరా తీశారు. పనులు నాణ్యతగా జ రిగేలా నిరంతరం పర్యవేక్షించాలని అధి కారులకు సూచిం చారు. కొత్తగా క్యాం టీన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ప్రయాణికుల, అధికారుల వాహనాల పార్కింగ్ సమస్య తెలుసుకున్న ఎంపీ స్పందిస్తూ..స్టేషన్ సమీపంలో ఉన్న స్థలాన్ని కేటాయించేలా కేంద్ర రైల్వే మం త్రి దృష్టికి తీసుకెళ్తానని అభయ మిచ్చారు. అలాగే ప్రయాణికుల ప్రయి వేట్ పార్కింగ్ కేంద్రాన్ని సందర్శించి టోకెన్ ధరలు తెలుసుకు న్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం అధిక రుసుమును తగ్గించేలా రైల్వే జీఎంతో మాట్లా డుతానని తెలిపారు.

**స్టూడెంట్స్..ఫెసిలిటీస్ కైసే హై**

రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్ ఫాం పై..పదుల సంఖ్యలో లగేజీల్తో ఎదురు చూస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పలకరించారు. తాము పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుంచి వచ్చినట్లు వారంతా తెలిపారు. కైసే హెూ.. అచ్చే హెూ. యహాపర్ సహులతే కైసే హై( ఇక్కడ సౌకర్యాలు బావున్నాయా) అంటూ..ఆరా తీశారు.

**మానవత్వం చాటిన ఎంపీ**

ఖమ్మం రైల్వే స్టేషన్ రెండో ప్లాట్ ఫాం పై ఎంపీ రఘురాం రెడ్డి పరిశీలించి వస్తుండగా అప్పటికే ప్రమాద వశాత్తు పట్టాలాపై పడిపోయిన మహిళా ప్రయా ణికురాలిని ప్లాట్ ఫాంపైకి చేర్చగాఎంపీ హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. జనగాం జిల్లా నవాబ్ పేటకు చెందిన నాగమణి అనే ఈమెకు ప్రాథమిక చికిత్స చేయించి ఆస్పత్రికి తరలించాలని అధికారులకు సూచించారు. జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ తో ఫోన్లో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు ఎండి. ముస్తఫా, నాయకులు మిక్కిలినేని నరేందర్, అనంత రెడ్డి, ఉమ్మినేని కృష్ణ, పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.






నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్ లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ,అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్ , సుదీర్ , అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ నమోదు దరఖాస్తులను యుద్ధప్రాతి పదికన పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆదేశించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు.ఓటర్ జాబితా సవరణ 2024-25 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకం గా నోడల్ అధికారులను నియమించాలని అన్నారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. యువ ఓటర్ల నమోదు తో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి సారించా లని అన్నారు.ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదల కుండా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వాసు చంద్ర ఉద్యాన వన శాఖ అధికారి సత్తార్ , ఎన్నికల విభాగం సుపరింటెన్డేంట్ నహమాత్ హాలి సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## కొత్త గడిలో మీసేవ సెంటర్‌ను ప్రారంభించిన వికారాబాద్ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మీసేవ నిర్వాహనకు ఏర్పాటు చేసుకొన్న పోర్టబుల్ కాబిన్ క్యాబిన్ ను ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, అర్ధ సుధాకర్ రెడ్డి. కొత్తగడిలోని మీసేవ నిర్వాహకుడు ముత్తెరగళ్ళ శేఖర్ మీసేవ నిర్వహణ కొరకై పోర్టబుల్ క్యాబిన్ ఏర్పాటు చేసుకున్నాడు ఈ యొక్క క్యాబిన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి, మొదటి వార్డు కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి, రాజీవ్ గృహకల్ప కౌన్సిలర్ మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్యనాయక్, శంకరయ్య, ఉస్మన్, రాజమల్లయ, లక్ష్మయ్య, బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నీలగిరి వార్తకు లభించిన విశేష స్పందన

### మరుసటి రోజు కొత్త డోర్ ను తెప్పించి బిగించారు

### వెంటనే స్పందించిన సెక్రెటరీ శోభారాణి



నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నీలగిరి వార్త దినపత్రికలో ఆదివారం వచ్చిన శీర్షికకు విశేషమైన స్పందన లభించింది. వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని ఎక్ మామిడి గ్రామానికి చెందిన పశువుల ఆసుపత్రిలో ఒక రూమ్ కి డోర్లు లేక నిరుపయోగంగా ఉందనే శీర్షికకు గ్రామపంచాయతీ కార్యదర్శి శోభ రాణి స్పందించారు. పత్రికలో వచ్చిన వార్తను బట్టి సోమవారం పశువుల ఆసుపత్రికి డోర్ లేక నిరుపయోగంగా ఉన్న ఆ గదికి డోర్ ను బిగించడం జరిగింది.

## ఘనంగా అడ్వకేట్ రమేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

### పాల్గొన్న భేరీ రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరి లింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం ఐక్యవేదిక అధ్యక్షులు బి రమేష్ యాదవ్ అడ్వకేట్‌ని తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మిత్ర బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. మియాపూర్ అడ్వకేట్ రమేష్ యాదవ్ కార్యాలయంలో జన్మదినం వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మిత్రులందరూ కలిసి శేరిలింగంపల్లి అధ్యక్షులవారు అడ్వకేట్ రమేష్ యాదవ్ ని ఘనంగా సన్మానించడం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా జీవితం గడపాలని శేరిలింగంపల్లి ప్రజానీకానికి ముఖ్యంగా బీసీ పేదలందరికీ సేవ చేయాలని పాల్గొన్న వారందరూ భగవంతుని కోరడం జరిగింది. జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని బేరి రామచంద్ర యాదవ్ రమేష్ ని శాలువాతో మరియు పూల దండతో ఘనంగా సన్మానించి గొప్పగా ఎదగాలని ప్రజా సేవ చేయాలని లాయర్‌గా ఉన్నందున పేద ప్రజలకు సేవ చేయాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ సంతోషంగా నూరేళ్లు బ్రతకాలని భగవంతుని కోరడం జరిగింది. పెద్దలు ఆర్కే సాయి అన్న బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు రమేష్ ని ఆశీర్వదిస్తూ పది కాలాలపాటు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ మంచి పేరు



సంపాదిస్తూ ముఖ్యంగా పేద ప్రజానీకానికి సేవ చేస్తూ వకీల్ సాబు గా మంచి పేరు తెచ్చుకొని ఆనందకరమైన జీవితం గడపాలని నూరేళ్లు చల్లగా బ్రతకాలని భగవంతుని ప్రార్థించడం జరిగింది. జన్మదిన వేడుకల్లో బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర బీసీ అధ్యక్షులు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్,శేరి లింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ శేరిలింగంపల్లి కార్యదర్శి సత్యనారాయణ యాదవ్ చారి మహిళా అధ్యక్షురాలు పాల్గొని అడ్వకేట్ రమేష్ యాదవ్ ని సన్మానించడం జరిగింది బీసీ ఐక్యవేదిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున బీసీ సంఘం నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్‌కి ఘన నివాళి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మియాపూర్ డివిజన్ నడిగడ్డ తాండ ఎంసీపీ ఐ (యు) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎంసీపీ ఐ (యు )పార్టీ వ్యవస్థాపక నేత కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16 వర్ధంతిని కామ్రేడ్ దేవనూర్ నర్సింహా అధ్యక్షుత న జరిగింది అనంతరం ఎం సి పి ఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తొలి దశ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకమైన పాత్ర పోషించిన వ్యక్తి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ చట్టసభలలో వరుసగా ఐదుసార్లుశాసనసభ్యునిగా ఉన్నంతకాలం బడుగు బలహీన ఆదివాసి గిరిజనుల, పీడిత ప్రజల గొంతుక అయినందుకు ప్రజలే కామ్రేడ్ ఓంకార్ ని అసెంబ్లీ టైగర్ ని సంబోధించారు. జనాభాలో 93% ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలైన బహుజనులకి రాజ్యాధికారం దక్కాలని కమ్యూనిస్టు పార్టీలను ఏకతాటిపై తీసుకువచ్చిన వ్యక్తి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ ని అన్నారు .అలాగే తేది 28-10-2024 నాడు ఓంకార్ భవన్ బివిన్‌హాల్ లోబహుజనులకు రాజ్యాధికారాన్ని కాంక్షిస్తూ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం - అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపైపార్టీ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం ఉంటుంది. కాబట్టి పార్టీ కార్యకర్తలు బహుజనవాదులు పెద్ద ఎత్తున పాల్గొని వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాము ఈ కార్యక్రమం పార్టీ మియాపూర్ డివిజన్ కార్యదర్శిఇస్లావత్ దశరథ్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు డి లక్ష్మి, నర్సింహా, డివిజన్ కమిటీ సభ్యులు ఎస్.కె గౌసియా బేగం,, గ్రామ సభ్యులు,ఖైరు నిషా సాబేగం, చాన్ బి, ముఖేశ్వరి, జేబునిషా బేగం, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఫౌండేషన్ అధినేత రేవంత్ రాజ్ 25 వ జన్మదినం సందర్భంగా ఈ రోజు ఫౌండేషన్ అధ్వర్యంలో శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చెయ్యటం జరిగింది ఈ యొక్క కార్యక్రమం లో కేర్ హాస్పిటల్స్ మరియు స్మార్ట్ విసియన్ అయ్ హాస్పిటల్ వారి భాగస్వామ్యంతో ఉచిత మెగాహెల్త్ క్యాంప్ లో కంటి పరీక్షలు రక్తదానం కార్డియాలజిస్ట్ జనరల్ చేకప్ లు ఏర్పాటు చేశారు అదే విధంగా ఏఆర్ ఫౌదేషన్ ఏర్పాటు చేసి నేటితో ఏడు సంవత్సరాలు అవుతుందని ఫౌండేషన్ అధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .తన జన్మదినం పురస్కరించుకుని సాంస్కృతిక నృత్యంలో అలరించిన చిన్నారులను సత్కరించి బహుమానాలు అందించిన ఏఆర్ ఫౌండేషన్ అదినేత రేవంత్ రాజ్ ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ మెంబర్ సీ యాదగిరీ గౌడ్. హెూప్ ఫౌండేషన్ అధినేత కొండా విజయ్ . అనిల్ .రాజు శెట్టి మరియు ఏఆర్ ఫౌండేషన్ సభ్యులు కరణ్ రాజ్ కళ్యాణ్ సాయిగౌడ్ సూర్య. చింటూ వికాస్





గౌడ్ హనుమంతు రామ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం



### కేశంపేట మండలంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సుడిగాలి పర్యటన

### మండలంలో అధిక సభ్యత్వం దిశగా కార్యకర్తలు పని చేయాలని సూచన

### సభ్యత్వ నమోదును విస్తృతం చేయండి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

షాద్ నగర్ నీలగిరి వార్త

బిజెపి సభ్యత్వ నమోదు అభియాన్ కేశంపేట్ మండలం పాపిరెడ్డి గూడ, ఇప్పలపల్లి, దత్తాయి పల్లి, వేములనర్వ, చింతకుంటపల్లి గ్రామాలలో మహా సభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు రగురాం గౌడ్, సభ్యత్వ సహ ప్రముఖ్ కరెడ్ల నరేందర్ రెడ్డి, కుమ్మరి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై సభ్యత్వ నమోదు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి బూతులో మెజారిటీ సభ్యత్వాలు చేసినప్పుడే స్థానిక సంస్థల్లో ఎక్కువ స్థానాల్లో వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు గెలిచే అవకాశం ఉంటుందని అన్నారు. పార్టీ నిర్దేశించిన విధంగా సభ్యత్వ నమోదు జరగాలన్నారు. అందులో భాగంగానే షాద్నగర్ నియోజకవర్గంలో 50 వేల సభ్యత్వ నమోదు లక్ష్యంగా పనిచేయాలని కోరారు. రాష్ట్ర పార్టీ ఇంచార్జి సునీల్ బన్సల్ చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది వ్యక్తిగతంగా 100 సభ్యత్వం చేసిన వారికే పార్టీ లో పదవులు వస్తాయి కాబట్టి ఈ నెల 24 వ తేదీ సభ్యత్వ నమోదుకు చివరి తేదీ కనుక ఇంకా ఎవరైనా సభ్యత్వం చేసుకొని వారు ఉంటే త్వరలో పూర్తి చేసి రాష్ట్ర పార్టీ కి అందించాలని కోరారు. నాయకులు, కార్యకర్తల సభ్యత్వ నమోదు వివరాలతోటే పార్టీ పదవులు గాని, స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇచ్చే విషయాన్ని కార్యకర్తలు గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ గౌడ్, పర్వతాలు. వినయ్ కుమార్. విగ్నేష్. బిక్షపతి. శివకుమార్. పారేశ్. వినయ్. మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధి మా ధ్యేయం

### మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ మా ముఖ్య నాయకులతో కలసి మా వార్డ్ ను మరింత అభివృద్ధి చేసి చూపిస్తా. కౌన్సిలర్ జైదుపల్లి మురళి





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ మున్సిపల్ లోని వార్డ్ నెంబర్ 10(అనంతగిరి పల్లి ) వార్డ్ నెంబర్ 20 (రాజీవ్ గృహకల్ప )లో వివిధ అభివృద్ధి కార్యక్రమలకు మున్సిపల్ చైర్మన్ . చిగుళ్లపల్లి. మంజులరమేష్ తో కలిసి శంకుస్థాపన పూజ కార్యక్రమలు నిర్వహించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ . అర్ధ. సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ చొరవతో రానున్న రోజుల్లో వికారాబాద్ మున్సిపల్ మరింత అభివృద్ధి చెందుతుందని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో వికారాబాద్ నుఅభివృద్ధి లో అగ్రస్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సి. రమేష్ ,కౌన్సిలర్ లు . జై దు పల్లి మురళి , దేవిరెడ్యానాయక్ , నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, మిర్యానం సురేష్ ఆనంద్, అనంతయ్య, భాగయ్య,చందు, నాయబ్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

## జోన్ వ్యాప్తంగా చైన్‌మన్‌ల బదిలీలు




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఏండ్ల తరబడి ఒకే సర్కిల్‌లో పాతుకుపోయిన పట్టణ ప్రణాళికా విభాగం చైన్‌మన్లకు స్థాన చలనం కలిగింది. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలకు ఉపక్రమించిన శేరిలింగంపల్లి జోనల్ అధికారులు ఆ మేరకు క్షేత్రస్థాయిలో దిద్దుబాటు చర్యలను ప్రారంభించారు. ఈ మేరకు శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సర్కిళ్లలో పట్టణ ప్రణాళికా విభాగంలో పని చేస్తున్న చైన్‌మన్‌లను బదిలీ చేస్తూ జోనల్ అధికారులు సోమవారం ఆదేశాలు చేసారు . ఆయా సర్కిళ్ల డీసీల నుంచి వచ్చిన చైన్‌మన్‌ల పనితీరు నివేదికల ఆధారంగా ఈ బదిలీలను చేసారు. ఇందులో శేరిలింగంపల్లి సర్కిల్‌లో పని చేస్తున్న చైన్‌మన్‌లలో లక్ష్మీనారాయణను యూసుఫ్‌గూడ సర్కిల్‌కు , జావీద్‌ను చందానగర్ సర్కిల్‌కు బదిలీ చేసారు. చందానగర్ సర్కిల్‌లో పని చేస్తున్న ఐలయ్యను శేరిలింగంపల్లి సర్కిల్ కి కుమారస్వామిలను పటాన్ చెరు సర్కిల్‌కు బదిలీ చేసారు. కాగా పటాన్ చెరు సర్కిల్‌లో పని చేస్తున్న మల్లేష్‌ను శేరిలింగంపల్లి సర్కిల్‌కు , రాజేందర్‌ను చందానగర్ సర్కిల్‌కు బదిలీ చేసారు. చందానగర్ సర్కిల్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్‌కుమార్( గడ్డం శ్రీను)ను పటాన్ చెరు సర్కిల్‌కు బదిలీ చేసారు. వీరందరినీ తక్షణమే రిలీవ్ చేయాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి తన ఆదేశాలలో పేర్కొన్నారు. జోన్ వ్యాప్తంగా నాక్ ఇంజనీర్లను సైతం బదిలీ చేసినట్లు జోనల్ కమిషనర్ తెలిపారు...కాగా సోమవారం సాయంత్రం కొందరు చైన్‌మన్‌లు తమకే కేటాయించిన కొత్త సర్కిళ్లలో రిపోర్ట్ చేసారు

**స్థానికుల ఆరోపణ :**
ఇది బదిలీలతో సరిపోదు వీరిపై ఎంక్వైరీ వేసి ఇన్ని.రోజులు లక్షలు కు లక్షలు. వసూళ్లు చేసి ప్రభుత్వ. ఆదాయానికి రావలసిన పక్కదారి పట్టించారు కాబట్టి ఎంక్వైరీ తప్పక వేయాల్సిన అవసరం ఉందని స్థానికులు ఆరోపణ చేస్తున్నారు ఎందుకంటే చైన్‌మన్‌లను మార్చినంత మాత్రాన ఒరిగేదేమి ఉండదు అని ఆరోపిస్తున్నారు.

## యాదాద్రి యాదవ భవన్ భూమి పూజలో కార్పొరేటర్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



యాదాద్రి భువనగిరి జిల్లా లోని యాదాద్రి "శ్రీశ్రీశ్రీ లక్ష్మి నరసింహా" స్వామి వారి ఆలయ సమీపంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్ , మాజీ పార్లమెంట్ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్ ట్రస్టు మెంబర్స్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబోయే యాదవ్ భవన్ భూమి పూజ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరయ్యారు. అనంతరం భూమి పూజలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యాదవ భవన్ నిర్మాణానికి భూమి పూజ చేసుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని బీసీ.ల ఐక్యతను చాటిచెప్పే సంకేతానికి నిదర్శనంగా భవనం సూచిస్తుందని, యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి వారి సన్నిధిలో యాదవ భవనాన్ని నిర్మించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని, లక్ష్మి నరసింహ స్వామి వారి ఆశీస్సులు ఎల్లపుడు ప్రతి ఒక్కరిపై ఉండాలని అకాంక్షిస్తున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ లక్ష్మణ్ యాదవ్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , రాజు యాదవ్ , నరేందర్ యాదవ్ ఐలేష్ యాదవ్ , యాదాద్రి యాదవ్ భవన్ ట్రస్ట్ చైర్మెన్ బద్దుల బాబు రావు యాదవ్ , ప్రకాష్ యాదవ్ గారు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ , యాదయ్య యాదవ్ , జై కిషన్ యాదవ్ , రవీందర్ నాథ్ యాదవ్ , మల్లేష్ యాదవ్ , దారబోయిన శ్రీనివాస్ యాదవ్ , మనీష్ యాదవ్ , నర్సింగ్ యాదవ్ , యూత్ ప్రెసిడెంట్ గొర్ల ఏశ్వంత్ యాదవ్ , మహేందర్ యాదవ్ , సంతోష్ యాదవ్ , రాజేష్ యాదవ్ , ట్రస్టు మెంబర్లు మరియు యాదవ సోదర-సోదరమణిలు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్**





ఎల్లారెడ్డి..

అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి ఎల్లారెడ్డి పట్టణంలో పోలీసు పట్టణ ప్రజలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ విధి నిర్వహణ ప్రాణాలు కోల్పోయిన పోలీసుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నేటి యువత చెడు వ్యాసాలకు బానిసలు కాకుండా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో ప్రాణాలు త్యాగం చేసిన ఎందరో పోలీసుల సేవలు మరువలేమని కొనియాడారు. అమరవీరులను స్మరించుకుంటూ వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ శాంతి ర్యాలీ నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బొజ్జ మహేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎస్పీ స్వయంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఎస్పి తో పాటు మరో 40 మంది రక్తదానం చేయడం జరిగింది. వీరిని ఎస్పీ అభినందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే.నరసింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వరరావు, ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, తిరుపతయ్య, సిఐలు చంద్రశేఖర్ రెడ్డి, సంపత్ కుమార్, సంతోష్ కుమార్, శ్రీనివాసులు, ఎస్ఐలు, రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ రాజన్న మరియు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలకి కంట్రోల్ రూం నంబర్‌కి ఫిర్యాదు చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:




వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఏమైనా సమస్యలు వచ్చినపుడు జిల్లా కేంద్రం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూం నెంబర్ 08468 220051 కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం రోజున కలెక్టరేట్ లోని పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు వచ్చినపుడు కంట్రోల్ రూం కు ఫిర్యాదు చేయ వచ్చని తెలిపారు. కంట్రోల్ రూం లో అందిన ఫిర్యాదు మేరకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహారావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగనిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వం





- పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయాలు కొనసాగిద్దాం: జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపిఎస్.
- పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు, వారి కుటుంబలకు ప్రగడ సానుభూతి తెలియజేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:


అమరవీరుల కుటుంబ సభ్యులకు 300 గజాల ప్లాటు పత్రాలు జిల్లా కలెక్టర్, ఎస్పీ అందజేత.జిల్లా పోలీస్ ఆవరణలో నూతనంగా నిర్మించిన అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు,పోలీస్ అధికారులతో కలసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ.
కామారెడ్డి జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 07 మంది పోలీసులు అసువులు బాసారని,వారి త్యాగ ఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని,పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని,ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు.
అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని , అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని తెలిపారు. దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. విధి నిర్వహణ సందర్భంగా ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు.
దేశవ్యాప్తంగా ఈసంవత్సరంలో తీవ్రవాదులు,సంఘ విద్రోహక శక్తుల్లో 214 మంది పోలీసులు అమరులయ్యారనీ, వారి త్యాగాలను స్మరించుకుంటూ వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమం, వారికి ఆర్థిక పరమైన ప్రయోజనాలను సర్వస్వం లభింపచేయడం,అయా కుటుం బాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు మనం అందించే నిజమైన నివాళి పేర్కొన్నారు.
పోలీస్ అమరవీరుల స్మరిస్తూ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఈ రోజు నుండి 31 తేదీ వరకు రక్తదాన శిబిరాలు,,ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, ఫోటో, వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని,పోలీస్ అమరవీరుల కుటుంబాలకు దగ్గరికి వెళ్లి వారి త్యాగాలకు గుర్తుగా నివాళులు అర్పించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వరరావు, ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు, డిఎస్పి యాకూబ్ రెడ్డి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, తిరుపయ్య, సిఐలు చంద్రశేఖర్ రెడ్డి, సంపత్ కుమార్, సంతోష్ కుమార్, శ్రీనివాసులు, ఆర్ఐ కు నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కృష్ణ, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మను రాజన్న, ఎస్ఐలు, సిబ్బంది మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# లగ్గం ప్రివ్యూ షో ప్రదర్శన

- హాజరైన నిర్మాత తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి
- కంట తడి పెట్టించిన సినిమా....
- దర్శన్ థియేటర్లో ప్రదర్శన
- మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు హాజరు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:





మానవ సంబంధాలు రక్తసంబంధాలు మనీతో కాకుండా ప్రేమ ఆప్యాయలతో ముడిపడి ఉంటాయని కట్టినట్టుగా లగ్గం సినిమా కథ ఉండడంతో పలువురిని కండతడి పెట్టించింది. సోమవారం జిల్లా కేంద్రంలోని దర్శన్ థియేటర్లో లగ్గం ఈ సినిమా ఫ్రీ వ్యూ షోను ప్రదర్శించారు. ప్రముఖ దర్శకుడు రమేష్ చెప్పాలా నిర్మాత తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి లగ్గం సినిమాను సోమవారం ప్రదర్శించారు. ప్రముఖ హీరో సాయి రోనాక్, హీరోయిన్ ప్రగ్యా నాగ్ర హీరో హీరోయిన్లుగా నటించిన లగ్గం సినిమా విడుదల కన్నా ముందు నిర్మాత వేణుగోపాల్ రెడ్డి థియేటర్లో ప్రదర్శించి సినిమాను కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం జనగామ గ్రామానికి చెందిన తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరించారు. ఈ ప్రాంతంలోనే సినిమా షూటింగ్ కూడా చేశారు. జనగామ చింతమడక హైదరాబాద్ ప్రాంతాల్లోనే సినిమా చిత్రీకరణ షూటింగ్ దాదాపు 80 శాతం పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈనెల 25న సినిమా విడుదలవుతున్నట్లు తెలంగాణ భాష యాస భావనలతో కూడిన చిత్రీకరించడం పలువురిని ఆకట్టుకుంది.డబ్బు తోనే ముడి పడి ఉండదని రక్త సంబంధికుల మానవ సంబంధాలు ప్రస్తుత పరిస్థితుల్లో కండ్లకు కట్టినట్లుగా చిత్రీకరించారు. సాఫ్ట్వేర్ ఉద్యోగుల కష్టాలను కండ్లకు కట్టినట్లుగా ఈ సినిమాలో ప్రదర్శించారు. వ్యవసాయ యేసయ్య సంబంధించిన రైతు కుటుంబాలకు సాఫ్ట్వేర్ అంటేనే ఇష్టమై పెళ్లి సంబంధాలు కుదుర్చుకుంటున్న సమయంలో ఇలాంటి సినిమాలు ప్రజలకు కనువిప్పు కలిగే విధంగా వారిని ఎంతో ఆకట్టుకుంటున్నాయి. యదార్థ గాథలను చిత్రంలో పొందుపరచడం సినిమా థియేటర్లలో ప్రేక్షకులు కంట తడి పెట్టించింది. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను వదిలిపెట్టి సాఫ్ట్వేర్ అంటూ విదేశాలలో స్థిరపడి కుటుంబ బంధాలను దూరం చేస్తున్నవారికి కనువిప్పు కలిగే విధంగా చిత్రం నిర్మించారు. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఆచారాలను సంప్రదాయాలను కళ్ళ కు కట్టే విధంగా చిత్రం నిర్మించడం జరిగిందన్నారు.ఈ చిత్రాన్ని ప్రజలు తిలకించి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ప్రముఖ నిర్మాత వేణుగోపాల్ రెడ్డి తో పాటు కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు నాయకులు బీబీపేట, దోమకొండ, కామారెడ్డి కి చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని థియేటర్లో ఈ సినిమాని తిలకించారు.

# ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా నేతృత్వంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



నిజామాబాద్ అర్బన్ ప్రాంతంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా శ్రీకారం చుట్టారు, 22వ మరియు 23వ డివిజన్లలో సీసీ రోడ్ మరియు బీటీ రోడ్ నిర్మాణానికి సంబంధించి భూమిపూజ కార్యక్రమం చేశారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ, మున్సిపల్ నగర మేయర్ నీతు కిరణ్ మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.
ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ, 23వ డివిజన్ హనుమాన్ నగర్, పద్మనగర్ ప్రాంతాలలో సీసీ రోడ్, బీటీ రోడ్ నిర్మాణానికి 11.5 లక్షల ప్రత్యేక నిధులు, 10 లక్షల జనరల్ ఫండ్, మరియు పట్టణ ప్రగతి ద్వారా 10 లక్షల నిధులతో పనులు చేపట్టబోతున్నట్టు తెలుపుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.నగర అభివృద్ధి కోసం స్పెషల్ ఫండ్ ద్వారా 100 కోట్ల నిధులు విడుదల చేయాలని, అలాగే 15వ ఫైనాన్స్ కమిషన్ బకాయి నిధులను చెల్లించి నగర అభివృద్ధికి నిధులు కేటాయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 23, 24 డివిజన్ లను కలిపే రోడ్ నిర్మాణానికి విశ్వశాంతి కళాశాల యాజమాన్యం 300 గజాలు ఉచితంగా ఇవ్వడం, నగర అభివృద్ధిలో భాగస్వామ్యం అయినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 22, 23 డివిజన్ కార్పొరేటర్లు మల్లేష్ యాదవ్, పంచారెడ్డి లావణ్య, లింగం, బిజెపి నాయకులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఎర్రగుంట లక్ష్మణ్, హరీష్ రెడ్డి, కైరంకొండ మురళి, హరీష్, దర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.ఈ విధంగా, నిజామాబాద్ అర్బన్ అభివృద్ధిలో మరో కీలక అడుగు వేయబడింది, తద్వారా స్థానిక ప్రజలకి మెరుగైన సౌకర్యాలను అందించడానికి ప్రయత్నాలు ముమ్మరం అవుతున్నాయని తెలిపారు.

# బాలనగర్‌లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**రైతు సంక్షేమ ప్రభుత్వమంటే కాంగ్రెస్సే: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని, రైతును రాజు చేయాలన్నదే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని బాలనగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి" వేములవాడ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథిగా హాజరై ఆది శ్రీనివాస్ ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతును రాజు చేయాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పమని పేర్కొన్నారు. సన్న రకం వడ్లకు కింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుంద న్నారు దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు వైస్ చైర్మన్ బింగి మహేష్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు రైతులు పాల్గొన్నారు.

